# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES




సూర్యాపేటలో లబ్ధిదారురాలికి గృహలక్ష్మి మంజూరు పత్రం అందిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

3లో..

# అర్హులందరికీ ఇండ్లు

గృహలక్ష్మి

**ప్రతి కుటుంబానికీ సొంతిల్లు ఉండాలన్నదే సీఎం కేసీఆర్ తపన**

**కాంగ్రెస్ హయాంలో సూర్యాపేటకు ఒరిగింది శూన్యం**

**బీఆర్ఎస్ పాలనలో రూ.7,500కోట్లతో అభివృద్ధి**

**ప్రతి ఇంటికీ ఒకటికిపైనే సంక్షేమ పథకాలు**

**కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీములు పచ్చి బోగస్**

**మోసపోతే గోస పడుతం**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**సూర్యాపేట నియోజకవర్గంలోని 1,700 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ**

సూర్యాపేట నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు అందిస్తామని, తెలంగాణలో ప్రతి కుటుంబానికీ సొంత ఇల్లు ఉండాలన్నది సీఎం కేసీఆర్ తపన అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చెప్పారు. సమైక్య పాలనలో చెప్పులు అరిగేలా తిరిగినా సర్కారు సాయం, సంక్షేమ పథకాలు అందేవి కాదని, ఎన్నో రోజుల నిరీక్షణ తర్వాత వచ్చినా కమీషన్లకే సరిపోయేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ ఒకటి కంటే ఎక్కువే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలోని సూర్యాపేట, ఆత్మకూర్.ఎస్, చివ్వెంల మండలాలకు చెందిన 1700 మంది లబ్ధిదారులకు మంత్రి శుక్రవారం గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్లకుపైన పాలించిన కాంగ్రెస్ పార్టీతో సూర్యాపేట నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. ఏడున్నర దశాబ్దాల్లో జరుగని అభివృద్ధిని తొమ్మిదిన్నరేండ్లలో రూ.7500 కోట్లతో చేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములు పచ్చి బోగస్ అని, కర్ణాటకలో అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని స్పష్టం చేశారు. అంతకుముందుకు సూర్యాపేట 5, 6 వార్డుల్లోని వస్రాం తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– సూర్యాపేట, ఆత్మకూర్.ఎస్, *సెప్టెంబర్ 30*



నల్లగొండలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐటీ హబ్

# మంత్రి కేటీఆర్ పర్యటనకు చకచకా ఏర్పాట్లు

**రేపు నల్లగొండ, సూర్యాపేటలో మంత్రి కేటీఆర్ పర్యటన**

**మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఐటీ హబ్‌లు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**కోట్లాది రూపాయల పనులకు శంకుస్థాపన**

**ఎన్జీ కాలేజ్‌లో ప్రగతి నివేదన సభ**

**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**

**పర్యటన, సభను విజయవంతం చేయాలని పిలుపు**

5లో..

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం నల్లగొండ, సూర్యాపేట జిల్లాకేంద్రాల పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం, బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశాయి. ఎన్నికల హామీలో భాగంగా నల్లగొండను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.1,200 కోట్లతో జిల్లా కేంద్రం రూపురేఖలు మార్చేశారు. ఆ అభివృద్ధి పనుల్లో ఇప్పటికే కొన్ని అందుబాటులోకి రాగా, మిగతా వాటిని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మరో 912కోట్ల రూపాయల పనులకు శంకుస్థాన చేయనున్నారు. స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ కొలువులు అందించేందుకు నల్లగొండ, సూర్యాపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటీ హబ్‌లను ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూ.577.77 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇమాంపేట సమీపంలో రూ.20 కోట్లతో నిర్మించిన 384 డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించనున్నారు. నల్లగొండ ఎన్జీ కాలేజీ మైదానంలో బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

– సూర్యాపేట, *సెప్టెంబర్ 30* (నమస్తే తెలంగాణ)/నీలగిరి



ఐటీ హబ్ లోపల క్యాబిన్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరికల జోరు..

8లో..

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీలో పెద్దఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న కారు పార్టీకి జై కొడుతూ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకొంటున్నారు. శనివారం సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మునుగోడులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, హాలియాలో ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో చేరికలు జరిగాయి.**



హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి